


శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు కవాతు



పాల్గొన్న సిఐ రామకుమార్, ఎస్ఐ శ్రీను నాయక్

ప్రజాశక్తి-ఆలమూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ కవాతు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు రావులపాలెం రూరల్ సిఐ ఎం.రాంకుమార్, స్థానిక ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ అన్నారు. ఆలమూరు, పెదపళ్ళ, పినపళ్ల, సంధిపూడి గ్రామాల్లో గురువారం వారి ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ పోలీస్ బలగాలు శాంతి భద్రతల కు విఘాతం కలగకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

'చలో ఢిల్లీ'కి మద్దతుగా నిరసన

పాల్గొన్న రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, సిఐటియు, ప్రజాసంఘాలు



అమలాపురంలో రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

బిజెపి అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన నేపథ్యంలో చలో ఢిల్లీకి మద్దతుగా గురువారం జిల్లాలో పలుచోట్ల రైతు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఎఐటిసియుసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

అమలాపురం బగడియార స్తంభం సెంటర్‌లో రైతు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఎఐటిసియుసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేగ ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు ముఖ్య వక్తలుగా మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం 2021 డిసెంబర్లో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరుతూ ఢిల్లీ బయలుదేరిన రైతాంగాన్ని హర్యానా సరిహద్దుల్లోనే అడ్డగించిందని కందకాలు తవ్వడం, మేకులు నాటడం, బారికేడ్లు, ముళ్ళ కంచెలు ఏర్పరచడం, వాటర్ క్యాన్లు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడంతోపాటు డ్రోన్లద్వారా విష వాయువులు చిమ్మించిందని ఈ చర్యల వల్ల అనేక మంది రైతులకు కళ్ళు చూపు కోల్పోవడం, చెవులు వినపడకపోవడం జరిగిందన్నారు. కాల్పులలో శుభకరణ్ సింగ్ అనే యువరైతు మతి చెందాడు, మరొక ముగ్గురు రైతులు గుండె ఆగి చనిపోయారు, ఈ దాడిలో 200 ట్రాక్టర్లు ధ్వంసం అయ్యాయన్నారు.. ఈ దురాగతాన్ని హర్యానా బిజెపి ప్రభుత్వ, పోలీసులు, కేంద్ర ప్రభుత్వ బలగాలు పంజాబ్ సరిహద్దుల లోపలకు చొరబడి నిర్వహించాయన్నారు. బిజెపి ప్రభుత్వం రైతాంగం యెడల కర్కశంగా వ్యవహరిస్తున్నదని దీనిని ప్రజాతంత్ర శక్తులు, మేధావులు ప్రజాసంఘాలు అందరూ ఖండించాలని వారు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ ను రద్దుచేసి కార్మికులకు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పనులు రూ.600 వేతనం ఇవ్వాలని స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని రైతుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడు కోవాలంటే మోడీని వారి మిత్రులను ఓడించాలన్నారు. అప్పుడే రైతులు కోరుతున్న చట్టాలు సాధించగలమన్నారు. ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. రైతు కౌలు రైతు సంఘాల జిల్లాల నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, పీతల రామచంద్రరావు, అప్పారి వెంకటేశ్వరావు మాట్లాడుతూ జిల్లాలో అనేక మండలాల్లో అనేక గ్రామాలు నీటి ఎద్దడితో అనే రైతాంగం అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. తక్షణం అన్ని గ్రామాలకు రైతాంగానికి సాగునీరు అందించే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలన్నారు. కౌలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కార్మిక ప్రజా సంఘాల నాయకులు తాటికాయల ఉదయ భాస్కర్, పెచ్చెట్టి విజయభాస్కర్, తాడి శ్రీరామ్మూర్తి, చెల్లుబోన తాతాజీ, కుం పట్ల వరుణ్ బాబు, జంపన ప్రసాదరావు, బళ్ల పర్వతాలు, బుంగ సత్యనారాయణ, బీమాల శ్రీను, కె.రాంప్రసాద్, ఎం.వెంకటేష్, ఊటాల వెంకటేష్, మోకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక మరియు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే ఉప సవరించుకోవాలని సిఐటియు మరియు వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. దేశ వ్యాప్తంగా రైతు మరియు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం ముమ్మడివరం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. రైతులు పండించే పంటలకు స్వామినాథన్ కమిటి సిఫారసు లు అమలు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అనంతరం తహశీల్దార్ శ్రీను నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, కె.లక్ష్మణ్, విత్తనాలు ఏడుకొండలు, గణేష్, వజ్రపు రమేష్ నిమ్మకాయల ధనలక్ష్మి, జనార్ధన్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

రామచంద్రపురం రైతాంగం చలో ఢిలీకి మద్దతుగా వ్యవసాయ కార్మిక, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మెయిన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి చీకట వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు పెద్దిరెడ్డి. రాము, సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ రైతుల పంటలకు కనీసం మద్దతుధర చట్టం చేయాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు బి.సిద్ధు, మహిళా సంఘ నాయకులు పి. విజయ, వి.శాంతి, ఆటో ఉపాధ్యక్షులు సత్తిబాబు, రాజారెడ్డి, లక్ష్మణ్, నాయకులు మలవరపు రాజు, కష్ణ, బాజీ, అప్పారావు, మణికంఠ, గోవిందు, చంద్రావు, రాజు, నారాయణ కార్మికులు,రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.



ముమ్మిడివరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు



రామచంద్రపురం పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

వైసిపి అభ్యర్థి ఎవరు?

- అమలాపురంలో కొనసాగుతున్న ఉత్కంఠ
- సీటు ఆశిస్తున్న పినిపే విశ్వరూప్, కుంచే రమణారావు



పినిపే విశ్వరూప్



కుంచే రమణారావు

ప్రజాశక్తి - అమలాపురం

వైసిపి అమలాపురం నియోజకవర్గ అభ్యర్థి ఎవరనేది ఇంకా తేలలేదు. దీంతో అక్కడ ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నెల 16న ప్రకటించే ఫైనల్ లిస్ట్ కోసం ఆశావహులు ఎదురుచూస్తుననారు. టిక్కెట్‌ను దక్కించుకునేందుకు వారివారి స్థాయిల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. అమలాపురం టిక్కెట్ కోసం మంత్రి పినిపే విశ్వరూప్, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణరావు పేర్లు వినిపిస్తున్నాయి. అనులాపురం ఎంపీ అభ్యర్థిగా రాపాక పరప్రసాదరావు పేరు ఖరారు కావడంతో అందరి దృష్టి ఎంఎల్ఎ సీటుపై పడింది.

ఈసారీ తనకే టికెట్ కేటాయించాలని మంత్రి పినిపే విశ్వరూప్ ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. అయితే ఇటీవల కాలంలో జరిగిన పలు ఘటనల నేపథ్యంలో విశ్వరూప్ పట్ల కేడర్‌లో వ్యతిరేకత పెరిగింది. కోనసీమ అల్లర్ల నేపథ్యంఓ ఒసి, బిసిల నుంచి ఆయన వ్యతిరేకతను ఎదుర్కొం టున్నారు. దీంతో టిక్కెట్‌పై సందిగ్ధత నెలకొంది. మరోవైపు సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ విస్తతి కోసం పనిచేస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు పేరు తెరపైకి వచ్చింది. రమణరావు చేసిన సేవా కార్యక్రమాలు, ప్రజల్లో ఆయనకున్న ఆదరణ నేపథ్యంలో వైసిపి టిక్కెట్ దక్కే అవకాశ ముందని వైసిపి శ్రేణులు అంటున్నాయి. వైసిపి ప్రారంభ నుంచీ పినిపేకు బిసి సామాజిక తరగతికి చెందిన శెట్టిబలిజ యువనాయుడు వాసంశెట్టి సుభాష్, రమణారావు ఇద్దరూ అండగా ఉన్నారు. గత ఎన్నికల్లో పినిపే విజయంలో వీరు కీలకపాత్ర పోషించారు. కరోనా సమయంలోనూ అనేక సేవా కార్యక్రమాలతో వైసిపికి ప్రజాభిమానాన్ని కూడబెట్టారు. అయితే ఇటీవల కాలంలో మంత్రి పినిపే కుటుంబ పాలన ఎక్కు వైంది. ఈ నేపథ్యంలో రమణారావు, సుభాష్‌ను పినిపే పక్కన బెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయం కేడర్‌లోకి కూడా ఎక్కువగా వెళ్లడంతో రమణారావుకు మద్దతు పెరిగింది. ఈ నేపథ్యంలో ఆయనకు టిక్కెట్ ఇవ్వాలని కూడా పలువురు కోరు తున్నారు. మొత్తంగా టిక్కెట్ ఎవరనేది 16న తేలనుంది.

తడి, పొడి వ్యర్థాల సేకరణకు చర్యలు



బ్యాటరీ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న వాడి పారేసే తడి, పొడి మరియు ఘన వ్యర్థాలు సేకరణకు ప్రత్యేక చర్యలు అవసరమని ముమ్మిడివరం నగర పంచాయతీ ఛైర్మన్ కె.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం అవరణలో నూతనంగా మంజూరైన క్లీన్ ఆంధ్రా బ్యాటరీ వాహనాలను ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు సచివాలయానికి ఒక బ్యాటరీ వాహనం చొప్పున 7 వాహనాలు తమ పరిధిలోని వార్డులలో తడి పొడి మరియు ఘన వ్యర్థాలు సేకరించి పరిసరాల పరిశుభ్రత కాపాడేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మేనేజర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-మండపేట

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యమని పలువురు అంగన్‌వాడీలు పేర్కొన్నారు. గురువారం రాయవరం మండలంలోని పసలపూడి గ్రామంలో పౌష్టికార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు డి.ఆదిలక్ష్మి, టి.భారతి, సుధా యామిని, రాధాబాయి, విజయలక్ష్మి, పార్వతి, సత్య ప్రభ, సత్యవతి, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి, పల్లంకూరు ఫీడర్ 11 కెవి ఆర్డబ్ల్యూఎస్ ఫీడర్లలో ఓవర్ లోడ్ కారణంగా శుక్రవారం వర్క్ చేయడం, చెట్లు తొలగింపు పనులు చేపడతామని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ గురువారం తెలిపారు.ఈ కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని కాట్రేనికోన, వేట్లపాలెం, జీకే పోరా, గద్దెనపల్లి , నడవపల్లి, కొండలేశ్వరం, కొప్పిగుంట పల్లం, కందికుప్ప, పల్లంకురు, బలుసుతిప్ప, మొల్లేటి మొగ, గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యం



వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

ప్రజాశక్తి-మండపేట

ప్రతి ఇంటికి తాగునీరు అందించడం లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని తాపేశ్వరం గ్రామంలో గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు రెడ్డి రాజాబాబు, వైసిపి రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, ఎంపిపి ఉండమట్ల వాసుతో కలిసి జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.47 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్, పైప్లైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.63 లక్షలు ఎంజిఎన్‌ఆర్జిఎస్ నిధులతో నిర్మించిన రెండు సచివాలయాలను ఆయన ప్రారంభించారు. తొలుత సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేవుడు కాలనీకి తాగునీరు అందించడంతో పాటు కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కరోనా సమయంలో వాలంటీర్ వ్యవస్థతో సిఎం జగన్ ప్రజలకు సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగిరెడ్డి రాంబాబు, ఎంపిటిసి సభ్యులు, మండల అభివద్ధి అధికారి కె.శ్రీదేవి, అధికారి విస్తరణ అధికారి ఐదం రాజు, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజినీర్లు భాగ్యరాజు, నాగేశ్వరరావు, దాసరి లాజర్, బూర చిన్న, వల్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ విజ్ఞప్తి చేశారు. గురువారం ద్రాక్షారామ లో ఇంటింటికీ వెళ్లి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఇంటిలోని చెత్తను రోడ్డు పై వేయకుండా పరిసరాల పరిశుభ్రత ను గురించి ఆమెవివరించారు . చెత్తాచెదారం వల్ల ఈగలు, దోమలు వద్ధి చెంది పలు రోగాలకు కారణమవుతాయని ఆమెవివరించారు. కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు నరాల రాజ్యలక్ష్మి, ఉప సర్పంచి పెన్నాడ బుచ్చిరాజు, కార్యదర్శి వెలివేటి సూర్య సుబ్రహ్మణ్యం, వార్డ్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయికి 'కోనసీమ' విద్యార్థి ప్రాజెక్ట్ ఎంపిక



అవార్డు అందుకుంటున్న విజేత

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు విద్యార్థి రూపొందించిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపికైంది. చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఉన్నత పాఠశాల విద్యార్థి నక్కా సత్య ప్రవీణ్ (8వ తరగతి) తయారుచేసిన ప్లాంట్స్ గ్రోయింగ్ మిషన్ జాతీయ స్థాయికి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఆర్.కామేశ్వర రావు గురువారం తెలిపారు. గైడ్ టీచర్‌గా మామిడిశెట్టి వేంకటేశ్వర రావు వ్యవహరియించినట్లు తెలిపారు. విద్యార్థి ప్రవీణ్‌ను మునిసిపల్ ఛైర్ పర్సన్ కమిషనర్ తదితరులు అభినందించారు.

ఏడిదలో 'గడప ..గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, పార్టీ కన్వీనర్ పలివెల సుధాకర్, వైస్ ఎంపిపి పసుమర్తి నాగబాబుల ఆధ్వర్యంలో గడప..గడపకూ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ చెప్పిన వారికి న్యాయం జరిగేదని ఈ ప్రభుత్వం ద్వారా నేరుగా ప్రజలకు అందుబాటులో వాలంటరీ వ్యవస్థ ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కురుపుడి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు రామిసెట్టి శ్రీ హరిబాబు పార్టీ నాయకులు వల్లూరి రామకష్ణ, బేత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'చేయూత' చెక్కుల అందజేత

ప్రజాశక్తి -మామిడికుదురు

నియోజకవర్గానికి చెందిన 15సచివాలయాల పరిధిలో 2679మంది మహిళా లబ్ధిదారులకు వైఎస్ఆర్ చేయూత రూ.అయిదు కోట్ల 2లక్షల 31వేలు చెక్కులను ఎంఎల్ఎ కొండేటి చిట్టి బాబు, జెడ్ పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ పంపిణి చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సమాజం లో మహిళలకు ఆర్థిక చేయూత తో గౌరవ సానం కల్పించిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమం లో ఎంపిపి కుసుమ వనజకుమారి శ్రీధర్, జెడ్‌పిటిసి కసిరెడ్డి అంజిబాబు, మామిడికుదురు పిఎసి చైరపర్సన్ కటకంశెట్టి ఆదిత్య, మండల వైసిపి అధ్యక్షులు కొమ్ముల రాము, సర్పెంచ్ లు సి హెష్ శివ రామ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామలో మెదడు కు సంబంధించిన న్యూరోసిస్ తో బాధపడుతున్న చవ్వాకుల సుశీలకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ చెక్కును గురువారం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇంటి వద్ద ఆయన తనయుడు తోట పథ్వీరాజ్ చేతుల మీదగా అందజేశారు. శస్త్ర చికిత్స కోసం సుశీల తాను ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకొని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు రూ. 2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారనీ వారికి సుశీల కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడవి కుమార్, మాజీ ఉపసర్పంచ్ పోలిశెట్టి తాత అబ్బాం , 4వవార్డ్ సభ్యులు యండమూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-ముమ్మిడివరం


విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సాల్ట్ (సపోర్టింగ్ ఆంధ్రా లెర్నింగ్ ట్రాన్స్మిషన్) డిస్టిక్ కోఆర్డినేటర్ ఆషిక్ అలీబేగ్ సూచించారు. మండలంలోని రాణేలంక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ఆకస్మికంగా సందర్శించిన అలీ బేగ్ మరియు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ మధుసూదనరావు లు సంయుక్తంగా గురుకుల పాఠశాలలో ప్రాంతంలో పరిసరాల శుభ్రత ను పరిశీలించడమే కాకుండా విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. తనిఖీల్లో సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు, సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియో థెరపిస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

భవిత కేంద్రాల్లో(ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు) ఖాళీగా ఉన్న 5 ఫిజియో థెరపిస్ట్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎ.మధుసూదన రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ మండలాల్లో భవిత కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 5 ఫిజియోథెరపిస్ట్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. అభ్యర్థులు. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపి(బిపిటి) మరియు మాస్టర్ ఆఫ్ ఫిజియో థెరపి(ఎంపిటి) పూర్తి చేసి ఉండాలన్నారు. ఎంపికైన వారికి రూ.12 వేలు గౌరవ వేతనం ఉంటుందన్నారు. దరఖాస్తులను నెల 19 లోపు సమగ్ర శిక్ష అడి షనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల, జిల్లా కార్యాలయాల ప్రాంగణం, ముమ్మిడివరం లో అందజేయాలని పేర్కొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



ఇరుసుమండలో జనసేన ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

మండపేట స్థానిక ఏడిద రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ 11 ఆవిర్భవ దినోత్సవ వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సరాకుల అబ్బులు, కుంచే ప్రసాద్ లు నాయకులతో కలిసి జెండాను ఎగరవేసి కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెటారు.

మామిడికుదురు పాశర్లపూడి కొండలమ్మ చింత వద్ద అంబేద్కర్, బాలయోగి విగ్రహాలకు జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి కేకు కట్ చేసి అందరకు పంచారు. మండల శాఖ అధ్యక్షుడు జలెం శ్రీనివాసరాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమములో సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, మాజీ ఎఎంసి ఛైర్మన్ కొమ్ముల కొండలరావు, స్థానిక ఉప సర్పంచ్ తుండూరు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట అంబాజీపేట, ఇరుసుమండ లలో గురువారం జనసేన ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు దొమ్మేటి సాయి కష్ణ ఆద్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. . ఇరుసుమండ గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిశెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేకు కట్ చేశారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు,చాక్లెట్ లు పంచారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కొర్లపాటి రాజ్ గోపాల్, అక్కిశెట్టి పెద్దగ, మైపాల తాతాజీ, అరిగేల సూరిబాబు,ఆకుల దొరబాబు,ఆకుల బాబ్జి, పిండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-అమలాపురం

పార్లమెంట్, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలను ఎన్నికల సంఘం ప్రకటించిన తేదీ నుంచి సామాజిక మాధ్యమాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో వచ్చే ప్రకటనల పై మీడియా పర్యవేక్షణ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించి మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచిం చారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నందు మీడియా సర్టిఫికేషన్ మీడియా పర్యవేక్షణ కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్, అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ కన్వీనర్ డిఐపిఆర్ఒ కె. లక్ష్మీనారాయణ సభ్యులకు విధుల పట్ల అవగాహనను పెంపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండగా టివి ఛానెళ్ల కేబుల్ నెట్‌వర్క్ లు, ప్రైవేట్ ఎఫ్ఎమ్ ఛానెల్‌లతో సహా రేడియో ఛానెల్ లు వార్తాపత్రికల ద్వారా ఏదైనా రాజకీయ పార్టీ లేదా ఏదైనా గ్రూప్ విడుదల చేసే వార్త ప్రకటనలు వీడియో క్లిప్పింగ్ ఎన్నికల సంఘం మార్గదర్శకా లకు అనుగుణంగా నిష్పక్షపాతంగా ఎటువంటి ప్రలోభాలకు తావులేకుండా ఉన్నది లేనిది ఈ కమిటీ పర్యవేక్షిస్తుంద న్నారు. రాజకీయ ఇతర సమూహాల ద్వారా వచ్చిన వార్త ప్రకటనలు, వీడియో క్లిప్పింగ్ దరఖాస్తులను పరిశీలించి మీడియా సర్టిఫికేషన్ను ఈ మానిటరింగ్ కమిటీ జారీ చేస్తుందన్నారు. వివిధ దినపత్రికలు, టివి ఛానల్లో కులం మత హింసను ప్రేరేపించే విధంగా ప్రసారమవు తున్న వాటిపై గట్టిగా నిఘా ఉంచి ఎన్నికలకు సంబంధించి మార్గదర్శ కాలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత రాజకీయ పార్టీల అభ్యర్థులకు నోటీసులు జారీ జేసి వివరణ కోరడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు పూర్తి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంఉందన్నారు. ఈ కమిటీ ఈ ప్రకటనల ఖర్చులను అంచనా వేసి అభ్యర్థి ఖర్చుల వ్యయంలో నమోద య్యేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఈ కమిటీ సర్టిఫికెట్ జారీ చేసిన ప్రకటనలకు సంబంధించి క్రింది భాగంలో ఎంసీఎంసీ కోనసీమచే జారీ చేయబ డిందని తెలుపు తుందని ప్రసార మాధ్యమాలలో కూడా ఎంసిఎంసి కోనసీమ అనేది తప్పనిసరిగా ప్రచురించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిడి ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఎం ఝాన్సీ రాణి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.శ్యాంబాబు, దూరదర్శన్ కేంద్ర రిపోర్టర్ కెవి.సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల లబ్ధిదారుల వివరాలు వెల్లడించాలని డిమాండ్

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని 18 గ్రామాల్లో ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సమాచార హక్కు చట్టం ద్వారా మండల టిడిపి నాయకులు గురువారం తహశీల్దార్ అనిల్ కుమార్ ను కోరారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార పార్టీ నాయకులు సూచించిన వారికి, అనర్హులైన అధికార పార్టీ కార్యకర్తలకు అధికారులు ఇళ్ల పట్టాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ఈ అంశంపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొంటున్నట్లు సమాచారం అందుతుందని వారిని పూర్తి గా నియంత్రించాలని ఎంపిడిఒ మేరీ రోజ్ ను టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. టిడిపి నేతలు ఈదల సత్తిబాబు, ఈదల నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి డంబోపాటు తన ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానని బెదిరించిన యువకునిపై పోక్సో కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక తండ్రి ఇటీవల చనిపోయారు. ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామానికి చెందిన కడలి దుర్గాప్రసాద్ అనే యువకుడు ఆమెతో ఫోన్‌లో పరిచయం పెంచుకున్నాడు. ఆమె ఫొటోతో కాలింగ్‌లో చిత్రీకరించాడు. వీటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. దీనిపై బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై గురువారం కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్ శ్రీనివాసు తెలిపారు.

176 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అక్రమంగా తరలిస్తున్న 176 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు ప్రత్తిపాడు సిఐ చిరంజీవి, ఎస్ఐ ఆశాలత సిబ్బందితో జాతీయ రహదారిపై గస్తీ నిర్వహిస్తున్నారు. తుని నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఐషర్ వ్యాన్ అనుమానాస్పదంగా కనిపించడంతో కత్తిపూడి టోల్‌గేట్ వద్ద అడ్డగించి తనిఖీ చేశారు. వ్యాన్ కింద భాగంలో ఆయిల్ ట్యాంకర్ పక్కన ప్రత్యేకంగా అమర్చిన బాక్సులో 84 గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. గంజాయి బరువు 176 కిలోలు ఉండగా దాని విలువ రూ.9లక్షలకు పైగా ఉంటుందన్నారు. వ్యాన్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాకు చెందిన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది వెంకన్నదొర, కష్ణార్జున, దొరబాబు, రాంబాబు, రాజు రామకృష్ణ, సలీం ఉన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఏప్రియల్ ఒకటి నుంచి జిల్లాలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం జిల్లా కమిటీ సమావేశం కాకినాడ సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గత రెండు నెలలుగా పనులు లేక కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధి పనులు కూడా అరకొరగానే ఉన్నాయని, దీనివల్ల వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏప్రిల్ 1నుంచి అందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ పోవవడం వల్ల ఈ పథకంలో పనులు తగ్గిపోతున్నాయని, కేవలం సంత్సరంలో రెండుమూడు నెలలే పనులు జరుగుతున్నాయని విమర్శించారు.

ఆర్‌బికెను ప్రారంభించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక సచివాలయం-2 పరిధిలోని రైతు భరోసా కేంద్రాన్ని ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన సేవలు అందించ చేందుకే ఆర్‌బికెలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆర్‌బికెలో అంది స్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్‌బికెను నాణ్యతతో నిర్మించిన కాంట్రాక్టర్ బొంతు శ్రీనివాస్‌ను ఎంఎల్ఎ శాలువాతో సత్కరించారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌సి విభాగంలో 2వ ఏడాది చదువుతున్న విద్యార్థులు పుష్పేంద్ర బిరాజీ. సంజయ్ దాస్ కోడింగ్‌లో ప్రతిభను చాటారు. నేపాల్‌లోని లో గ్రీన్ ల్యాండ్ ఇంటర్నేషనల్ కాలేజీలో నిర్వహించిన టెక్నికల్ పోటీలో బెస్ట్ వెబ్ డెవలప్‌మెంట్ అవార్డుని కైవసం చేసుకుని రూ.6 వేలు నగదు బహుమతిని అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్. రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

లారీ యజమానులు, కార్మికులకు అవగాహన

ప్రజాశక్తి-దేవరపల్లి

దుద్దుకూరులో లారీ యజమానులు, కార్మికులతో దేవరపల్లి సిఐ బాల సురేష్‌బాబు, ఎస్‌ఐ శ్రీహరిరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. క్వారీ పరిశ్రమలో రవాణా చేస్తున్న లారీలపై ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ వల్ల ప్రమాదాలను వివరించారు. మెటల్, ఇసుక రవాణా చేస్తున్న లారీలపై టార్పాలిన్ వంటి క్లాతులు కట్టాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణం చేస్తున్న వారిపై ఎటువంటి దుమ్మూ ధూళీ లేకుండా రవాణా చేయాలని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ప్రతి లారీ యజమానీ, డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లైసెన్సులు లేకుండా లారీలు నడప రాదని, ప్రతి లారీకు ఇన్సూరెన్స్ కచ్చి తంగా చేయించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రామచంద్రపురం టిడిపి టిక్కెట్ దక్కించుకున్న సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎట్టకేలకు రామచంద్రపురం నియోజకవర్గం టిడిపి టిక్కెట్‌ను అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్ దక్కించుకున్నారు. ఆరు నెలలుగా ఇక్కడ టిడిపి టిక్కెట్టుకు టిడిపి, జనసేన ఇరు పార్టీల నాయకులు పోటీపడ్డారు. అమలాపురం నుంచి వచ్చిన సుభాష్ అంతకుముందు పిల్లి సుభాష్ చంద్రబోస్ కు అనుచరుడుగా ఉంటూ వైసిపి తరపున టికెట్ ఆశించారు. రామచంద్రపురం నియోజకవర్గానికి తన కుమారుడైన పిల్లి సూర్య ప్రకాష్ పార్టీ అధిష్టానం చేత ఒప్పించి ఇంచార్జిగా నియమించారు. దీంతో వైసిపి నుంచి టిక్కెట్ రాదని గమనించిన సుభాష్ వెంటనే టిడిపిలో చేరారు. అప్పటినుండి ప్రధాన నాయకులు చుట్టూ టిడిపి టిక్కెట్ మాదంటే మాదంటూ దోబూచులాడింది. చివరికి సుభాష్ తనదైన శైలిలో పావులు కదిపి సీటు సాధించడంలో విజయం సాధించారు.

ఇబిసి నేస్తం 3వ విడత నిధుల విడుదల

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు మూడో విడత ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం అర్హులైన మూడో విడత ఇబిసి నేస్తం నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నంద్యాల జిల్లా బనగానపల్లి బహిరంగ సభ నుంచి వర్చువల్‌గా ప్రత్యక్ష నగదు బదిలీ విధానంగా జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 11,496 మంది మహిళలకు రూ. 17.24 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఒసి వర్గాలకు చెందిన మహిళలకు ఏటా రూ.15,000 చొప్పున 3 ఏళ్లలో మొత్తం రూ.45,000 ఆర్థిక సాయం అందించారన్నారు. మహిళలు సొంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ళ మీద వారు నిలబడేట్టుగా తోడ్పాటును ప్రభుత్వం అందించిందన్నారు. ఇబిసి నేస్తం అనేది మహిళా సాధికారత సామాజిక న్యాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, ఆర్థిక అనివార్యత కూడా అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థికంగా వెనుక బడిన ఓసీ వర్గాల మహిళలకు ఈబీసీ నేస్తం ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. జిల్లావ్యాప్తంగా లబ్ది పొందిన వారిలో అమలాపురం అసెంబ్లీకి సంబంధించి 1,021 మంది మహిళలకు రూ.1,53,15,000లు, కొత్తపేటకు సంబంధించి 3,353 మంది లబ్ధిదార మహిళలకు రూ 5,02,95,000లు, మండపేటకు సంబంధించి 3,159 మంది లబ్ధిదార మహిళలకు రూ.4,73,85,000లు, ముమ్మిడివరానికి సంబంధించి 1,130 మంది లబ్ధిదార మహిళలకు రూ.1,69,50,000లు పి. గన్నవరం సంబంధించి 1,081 మంది లబ్ధిదార మహిళలకు రూ.1,62,15,000లు, రామచంద్రపురం సంబంధించి 971 మంది లబ్ధిదారు మహిళలకు రూ.1,45,65,000లు, రాజోలు కు సంబంధించి 781 మంది లబ్ధిదార మహిళలకు రూ.1,17,15,000లు వెరసి 11,496 మంది లబ్ధిదార మహిళలకు రూ .17,24,40,000లు లబ్ది పొందారన్నారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సమాజం ఛైర్‌పర్సన్ కాశి బాల మునికుమారి, ఫుడ్ కమిషన్ మెంబర్ జక్కంపూడి కిరణ్, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై.సాంబమూర్తి లబ్ధిదార మహిళలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)


శంకుస్థాపన చేస్తున్న మంత్రి విశ్వరూప్

బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల వినాయకుడు గుడి వద్ద నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు వెళ్లే బిటి రోడ్డు నిర్మాణానికి మంత్రి పినిపే విశ్వరూప్ శంకుస్థాపన కార్యక్రమం గురువారం నిర్వహించారు .ఈ రోడ్డును రూ. 88 లక్షల నిధులతో నిర్మించనున్నారు. గ్రామ సర్పం రోక్కాల విజయలక్ష్మి మాట్లాడుతూ ఎప్పటినుంచో రోడ్డు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కారానికి కషి చేసిన నాయకులకు అధికారులకు ప్రజల తరుపున కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇళ్ళ శేషారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి,మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్యాం ప్రకాష్, ఎంపిటిసి సభ్యురాలు దొమ్మేటి శాంతిభవాని తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం బుద్ధ విహార్ నందు ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 18వ తేదీ నుండి 10వ తరగతి పరీక్షలు జరుగుతాయి అనే విషయం అందరికీ తెలిసిందేనని, పరీక్షలు జరిపే పాఠశాలలకు సెలవులు ప్రకటించి తరువాత సెలవులలో పని చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ సెలవు దినాలలో 14వ తేదీ కూడా ఉంది. ఆ రోజు అంబేద్కర్ జయంతి అనే సంగతి తెలిసిందే.. ఆరోజు సెలవు ప్రకటించి మరొక రోజు పనిచేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఎపి షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు బత్తుల నకులరాజు, ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఆర్థిక కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మానేపల్లి రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వడ్డీ శ్రీనివాసరావు, గెడ్డం ప్రదీప్, మంగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం


గొల్లవిల్లి హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

జిల్లాలో పలుచోట్ల టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి గురువారం పలువురు అందజేశారు. వారు మట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు

ఉప్పలగుప్తం పదో తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నతలగా ఎదగాలని పలువురు సూచించారు. భీమనపల్లి బాలుర గొల్లవిల్లి బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో గురువారం ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి జి.రవికుమార్,ఆర్థిక కార్యదర్శి ఎన్.గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉందుర్తి అంజలరావు, ఉపాధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, సభ్యులు డి. బాలకృష్ణ, జె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని ద్వారపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న 200 మంది విద్యార్థులకు ప్రముఖ వస్త్ర వ్యాపారి సినీ హీరో రామ్ చరణ్ అభిమాని గేదెల అశోక్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందజేయడంతోపాటు పాఠశాలలకు 20 కుర్చీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సబితాల సుబ్రహ్మణ్యం, స్టాఫ్ సెక్రెటరీ గండి స్వామి ప్రసాద్, వస్త్ర సముదాయ జట్టుకూలి సంఘం నాయకుడు కంచుమని కష్ణ, ద్వారపూడి గ్రామ రామ్ చరణ్ ఫాన్స్ పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండలంలోని పి లక్ష్మి వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ప్రజ్ఞ స్కూల్ అధినేత టి.వెంకటేశ్వరరావు, కొల్లు వెంకటరమణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొల్లు ఆనంద్ ఆర్థిక సాయంతో వారిద్దరు చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, పెన్సిల్స్,స్కేలు, ఎరేజర్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

ప్రజాశక్తి-మండపేట

మహిళలు ఆర్థిక పురోగతి సాధించినాడే సమాజం అభివృద్ధి చెందుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ, మండల స్థాయి మహిళాభివృద్ధి సంయుక్త ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివద్ధి అధికారి కె.శ్రీదేవి తదితరులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. అనంతరం బేటి బచావో బేటి పడావో, బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో ప్రతిభను కనబరిచిన మహిళలు, కిషోర్ బాలికలను అభినందించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఐదం రాజు మండల, విద్యాశాఖ అధికారి నాయుడు రామచంద్రరావు, ఎపిఎం రవిరాజా, సిడిపిఒ ఎ.గజలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ లత, సూపర్వైజర్లు సునీత, శ్రీదేవి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

సమాజంలో మహిళలంతా బాల్యవివాహాలను నిర్మూలించేందుకు సమిష్టిగా కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని పిలుపునిచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. భేటీ బచావో భేటీ పడావో ఆడపిల్లను రక్షిద్దం ఆడపిల్లను చదివిద్దం ప్రోగ్రామ్ ను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిడిపిఒ వరాహ లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఆయాలు గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, మహిళలు బాలికల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంపిపి భవానీని సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు స్త్రీ శిశు సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మహిళలంతా సమిష్టిగా కషిచేసి బాల్యవివాహాలను నిర్మూలించాలని ఎంపిడిఒ ఎవివిఎస్ఆర్ఎస్. కొండలరావు, ఐసిడిఎస్ సిడిపిఒ ఎ. గజలక్ష్మి న్నారు. కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయం మందిరంలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జాతిని సవాలు చేస్తున్న బాలకార్మిక సమస్య నిర్మూలనలో చట్టాలతో పాటు ప్రజానీకం సహకరించాలని సహాయ కమిషనర్ కార్మిక శాఖ టీ నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో కోరారు.. స్థానిక మానవ హక్కుల వేదిక వారు చేసిన ఫిర్యాదు మేరకు బాల కార్మికులు తనిఖీలు అమలా పురంలో రెస్టారెంట్లు, దాబాల్లో తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో బాల కార్మికులు ఎవరు కనుగొనబడ లేదని ఆమె స్పష్టం చేశారు. తనిఖీలలో సహా కార్మిక అధికారులు కెవిఆర్.శర్మ, విజయ్ ప్రకాష్, లక్ష్మీ స్నేహ కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు .

పి.గన్నవరం కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం 'నెల్లి' దరఖాస్తు

ప్రజాశక్తి-అంబాజీపేట


ఎపి సిసి అధ్యక్షురాలు షర్మిళకు నియోజకవర్గ సమస్యలు విన్నవిస్తున్న నెల్లి (ఫైల్ ఫొటో)

పి.గన్నవరం కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోరుతూ అంబాజీపేట మండల శాఖ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ దరఖాస్తు చేసుకున్నట్లు గురువారం తెలిపారు. గంగలకుర్రు గ్రామానికి చెందిన వెంకటరమణ కుటుంబం మూడు తరాల నుంచి కాంగ్రెస్ వాదిగా పార్టీ కోసం కృషి చేస్తున్నామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మా తండ్రి బంగారావు అంబాజీపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పని చేసి రైతులకు సేవలందించారన్నారు. పదేళ్ల నుంచి అంబాజీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతూ ప్రజా సమస్యలపై నియోజకవర్గ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ ఉనికి కాపాడేందుకు పనిచేస్తున్నానన్నారు. నియోజకవర్గ దీర్ఘకాల సమస్యలు పరిష్కారం కోసం ఇటీవల ఎపి సిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ దృష్టి కి తీసుకువెళ్ళి సమస్యలు విన్నవించడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేసే వారికి అభ్యర్థిత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజలకు లబ్ధి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సచివాల వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. కె.గంగవరం మండలం బ్రహ్మపురి గ్రామంలో ఆర్‌డికె భవనాన్ని, బట్లపాలిక గ్రామంలో గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దరఖాస్తులు సచివాలయంలోనే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో చింతలపాటి శ్రీను రాజు, పార్టీ పరిశీలకులు, చింతలపాటి రాజు, కె.గంగవరం ఎంసిసి పంపన నాగమణి , పార్టీ నాయకులు పెట్టా శ్రీనివాసు , సర్పంచ్ సాగి వెంకట సత్యవతి వీరభద్రా రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జూనియర్ ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-మండపేట

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిశాయి. మండపేట పట్టణంలోని 6 పరీక్షా కేంద్రాలు కాగా ఏడిద రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిత్య, ఎంపిఎస్, విద్యావికాస్, విజ్ఞాన్, వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కాలేజీలలో గురువారం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1916 ఒకేషనల్ విద్యార్థులు 318 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా జనరల్ విద్యార్థులు 49, ఒకేషనల్ విద్యార్థులు 57 మంది మొత్తం గాను 106 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైరహాజరయ్యారు. రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు 13 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. ఈ పరీక్షలకు 182 మంది హాజరు కావలసి ఉండగా 169 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డివివిఎస్ఆర్.రెడ్డి తెలిపారు. **ముమ్మిడివరం** ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ, మరియు కామర్స్ పరీక్షకు 72 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి.విజయకుమార్ గురువారం తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలైన డాక్టర్ ఎంజిఆర్ కళాశాల్లో 308 మందికి 281 మంది హాజరు కాగా 27 మంది, తార కళాశాల్లో 225 మందికి 206 మంది హాజరు కాగా 19 మంది, గురుకుల పాఠశాల్లో 304మందికి గాను 278 మంది హాజరు కాగా 26 మంది గైర్హాజరయ్యారు. వెరసి 72 మంది గైర్హాజరయ్యారని మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు.

గీతాంజలి మృతికి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

తెనాలికి చెందిన గీతాంజలి మృతికి నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో గురువారం రాత్రి రామచంద్రపురం పట్టణంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ జగన్ ఇంటి స్థలం ఇచ్చారని చెప్పిన పాపానికి ఆమె వైసిపి సభ్యురాలు కాకపోయినా సోషల్ మీడియాలో టిడిపి, జనసేన అభిమానులు ఆమెను ట్రోలింగ్ చేసి మానసికంగా కుంగదీసి ఆమె ఆత్మహత్యకు పాల్పడేలా చేశారని అన్నారు. అటువంటి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఆ కుటుంబానికి రూ.20 లక్షలు ఆర్థిక సహాయం అందజేసే ఆదుకున్నారని, ఈసందర్భంగా ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, మున్సిపల్ ఛైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పిల్లి సూర్యప్రకాష్ తదితరులు

కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

మూత్రపిండాలు (కిడ్నీలు) ఆరోగ్యంగా ఉంచుకోవాలని దానికి సంబంధిత వ్యాధులు వచ్చే టప్పుడు ముందుగా గుర్తిస్తే దాన్ని నివారించు కోవడం చాలా సులభతరమని కాకినాడ అపోలో ఆస్పత్రికి చెందిన వైద్యులు తెలిపారు. గురువారం ప్రపంచ కిడ్నీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ డాక్టర్ ఐవి.రావు మాట్లాడారు. మనిషి శరీరంలో కిడ్నీ ఒక కీలక అవయవమని, దానిని నిరంతరం ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి కిడ్నీ పనితీరు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. పిల్లల్లో ప్రాథమిక దశలో ఉదయం మొహం వాచినా, సాయంత్రం వేళల్లో కాళ్లు ఉబ్బినా కిడ్నీ పనితీరు సరిగ్గా లేదని తెలుసు కోవాలన్నారు. అలాగే మూత్రం రంగు మారినా కిడ్నీ వ్యాధి సమస్య ఉన్నట్లు గుర్తించాలన్నారు. మూత్ర విసర్జన సరిగ్గా జరగపోవడం వల్ల కిడ్నీలో రాళ్లు పెరిగి కేన్సర్ వ్యాధికి కూడా దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అపోలో కిడ్నీ మార్పిడి నిపుణులు డాక్టర్ జివి.రావు మాట్లాడుతూ గత ఏడాది అపోలో ఆసుపత్రిలో 14 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేశామని వారంతా క్షేమంగా ఉన్నారని తెలిపారు. పొటాషియం, ఫాస్పరస్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తినడం తగ్గించాలని సూచించారు. సమావేశంలో వైద్యులు అనిల్‌కుమార్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్



ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన 108 వాహనం

ప్రజాశక్తి-మండపేట

ఆపదలో ఆదుకునే సంజీవని 108 అంబులెన్స్ వాహనం గంటకు పైగా ఇరుక్కుపోయింది. మండలంలోని తాపేశ్వరం ద్వారపూడి రోడ్డు పనులు సంవత్సరాల తరబడి జరుగుతున్న నేపథ్యంలో తరచూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం సాయంత్రం 108 అంబులెన్స్ వాహనం గంటకుపైగా ట్రాఫిక్ లో ఇరుక్కుపోయింది. దీంతో సంవత్సరాల తరబడి ఈ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులు ఎప్పుడు పూర్తవుతాయి తమ కష్టాలు ఎప్పుడు తొలగుతాయని వాహనదారులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.రోడ్డు పనులు పూర్తయ్యే వరకైనా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు తదితరులు

ఘనంగా అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్జాతీయ వినియోగదారులు దినోత్సవం సందర్భంగా అమలాపురంలోని జనవిజ్ఞాన వేదిక కార్యాలయం నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అరిగెల బలరాం మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల కోసం, రక్షణ కోసం అనేక ఉద్యమాలు జరిగాయని చివరకు రక్షణ చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ ఫెడరేషన్ ఎంతో సేవాభావంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారని , వారందరినీ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అభినందించారు. మరో ముఖ్య అతిథి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కలవకొలను తాతాజీ మాట్లాడుతూ నేను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ తను ఓనర్స్ తరపున కాకుండా వినియోగదారుల తరపున పోరాడుతానని అన్నారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డిఇ కె.రవికుమార్ మాట్లాడుతూ మీటర్ రీడింగ్ లోని హెచ్చుతగ్గులో అధిక మొత్తంలో రీడింగ్ రావడం వంటివి ఉదాహరణలతో సహా తన దష్టికి తీసుకు వచ్చినట్లయితే తగు న్యాయం జరిగేలాగన్నా చూడగలనని హామీ ఇచ్చారు. జెవివిజిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి డిజిటల్ ప్రపంచంలో జనరేటివ్ కత్రిమ మేధ ఒక విప్లవాన్ని సష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో మాకిరెడ్డి పూర్ణిమ సంఘ సభ్యులు బివివి.సత్యనారాయణ, యాళ్ల రాజేష్, బొడ్డు రామకృష్ణ, కంకిపాటి వీరబాబు ,ఎం ప్రవీణ్, వై పవన్ కుమార్, మంచిగంటి చిన్ని వినియోగదారులు హాజరయ్యారు.

ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సభ నిర్వహించారు. ఈ సభకు రామచంద్రపురం డివిజన్ పిఒడబ్ల్యూ నాయకురాలు గుర్రాల సత్యవేణి అధ్యక్షత వహించారు. సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు పి. విజయ, సహాయ కార్యదర్శి వి.శాంతి, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్లవెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకర్ తదితరులు మాట్లాడారు. 2024లో రాజ్యాంగ హక్కులను ధ్వంసం చేస్తూ మహిళా హక్కులను కాలరాస్తున్న బిజెపి దాని మిత్రపక్షలకు వ్యతిరేకంగాపోరాడుదాం అని నినాదంతో మార్చి 1 నుండి 15 వరకు ర్యాలీలు, ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని జాతీయ కార్యవర్గం మహిళలకు పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమంలో సిర్రా మార్తమ్మ , చెల్లె ధనలక్ష్మి, మల్లిడి అప్పయమ్మ తదితరులు పాల్గొన్నారు.